ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.8 । కనిష్ఠం 24.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 7 ఏప్రిల్ 2025

ఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీ ఎన్నిక

గుడిహత్నూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీని ఆదివారం మండలంలోని పునగూడ గ్రామంలో జిల్లా కార్యదర్శి సెడ్మకి రామారావ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడిగా సెడ్మకి గణేష్, గౌరవ మాడావి వెంకట్రావ్, ఉపాధ్యక్షుడిగా కోట్నాక్ గణేష్, ప్రధాన కార్యదర్శిగా కుంరం ప్రభు, సంయుక్త కార్యదర్శిగా కనక వినోద్, కోశాధికారిగా పెందూర్ శివప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మాడావి శంభు సభ్యులను ఎన్నుకున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

బెట్టింగ్‌పై పోలీసుల ఉక్కుపాదం

● పలువురిపై కేసులు : ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పీ అఖిల్ మహాజన్ ఆదివారం హెచ్చరించారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ యాప్స్‌కు అలవాటు పడి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లతో బెట్టింగ్‌కు పాల్పడిన, గేమింగ్ యాప్స్‌లలో గేమింగ్ ఆడినా, ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మోసగాళ్ల మోస పూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతూ ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు పాల్పడడం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బులు పెట్టడం వల్ల వల్ల చాలామంది ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కాగా, బెట్టింగ్‌కు పాల్పడిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ రియాజ్ అనే వ్యక్తితో పాటు మహరాష్ట్ర కిన్వట్‌కు చెందిన ఆరిఫ్, లడ్డూ చౌహాన్‌పై కూడా గేమింగ్ యాక్ట్‌తో కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పిట్టల వాడకు చెందిన గంథాడే సోహన్ అమాయక ప్రజల వద్ద డబ్బులు అత్యాశ చూపి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా.. అతన్ని మావల పార్కు వద్ద పట్టుకుని, అతని వద్ద నుంచి సెల్‌ఫోన్ రూ.5 వేల నగదు సీజ్ చేసి వీరిపై మావల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భుక్తాపూర్ ఖిల్లా ఏరియాకు చెందిన సుల్తాన్‌తోపాటు ఒక మైనర్ సెల్‌ఫోన్‌లో ఓ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పాల్పడుతున్నారని, వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా వీరు ఇద్దరు గత రెండు రోజుల్లో ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ద్వారా రూ.15 వేలు పోగొట్టుకోవడం జరిగిందని తెలిపారు. బెట్టింగ్‌కు పాల్పడడం.. నిర్వహించడం.. ప్రోత్సహించడం చట్ట ప్రకారం నేరంగా పరిగణింపబడుతూ వారిపై కేసులు నమోదు చేయబడతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



● ఉట్నూర్ కేబీ ప్రాంగణంలో ఉన్న బీఎడ్ కళాశాల భవనం

- గిరిజనులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడానికే బీఎడ్ కళాశాల ఏర్పాటు
- రెగ్యులర్ ఉద్యోగుల నియామకంలో గిరిజన సంక్షేమ శాఖ విఫలం
- వందలాది మందికి ఉపాధ్యాయ శిక్షణ
- ఆశ్రమ పాఠశాలల టీచర్లతోనే బీఎడ్ కళాశాల కొనసాగింపు

ఆశయం ఘనం.. ఆచరణలో శూన్యం!

ఉట్నూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజన సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మూడు నెలలు అవుతున్నా.. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించడం లేదని ఆదివాసీ గిరిజన నాయకులు వాపోతున్నారు. ఉట్నూర్ కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. ఉన్న బీఎడ్ కళాశాలకు, డీఎడ్ కళాశాలకు కావాల్సిన చర్యలను కూడా చేపట్టడం లేదని వాపోతున్నారు. 120 రాయి సెంటర్ల భవనాల నిర్మాణానికి కూడా ఇంకా ప్రణాళిక అమలు కాలేదని అంటున్నారు.

ఉద్యోగులను నియమించడంలో విఫలం

రాష్ట్రంలోని గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించాలన్న ఉన్నత ఆశయంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని కొమురంభీం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీఎడ్ కళాశాలకు దశాబ్దాలుకావస్తున్న రెగ్యూలర్ ఉద్యోగులను నియమించడంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు విఫలమయ్యారు. ఉమ్మడి జిల్లాలోని గిరిజనులతో పాటు గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడానికి 2008లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఉట్నూర్ కేంద్రంగా బీఎడ్ కళాశాలను ప్రారంభించారు. 2008 నుంచి 2014 వరకు ఏడాది పాటు ఉన్న ఉపాధ్యాయ శిక్షణను ప్రభుత్వం 2014 నుంచి రెండేళ్ల పాటు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. 1999లో భద్రాచలంలో ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగుల కోసం బీఎడ్ కళాశాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. 2007లో రెగ్యూలర్ పోస్టులు మంజూరు అయినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నియమకాలు చేపట్టలేదు. కాగా ఉట్నూర్‌లోని బీఎడ్ కళాశాల నుంచి ఇప్పటి వరకు సుమారు 500 మంది గిరిజన ఉపాధ్యాయులు శిక్షణ పూర్తిచేసి టీచర్లుగా నియామకం గాక మరో 300 మంది ఛాత్రోపాధ్యాయులు ఆయా పాఠశాలలో సీఆర్టీలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్నా రు. గిరిజన విద్యార్థులకు ఛాత్రోపాధ్యాయ శిక్షణ కోసం కృషి చేస్తున్న అధికారులు రెగ్యూలర్ లెక్చరర్లను నియమించక పోవడంతో ఆశ్రమ పాఠశాలల సిబ్బందితో నెట్టుకొస్తున్నారు.

పని ఇక్కడ.. వేతనం అక్కడ!

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యబోధన అందించడానికి నియామకమైన గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు బీఎడ్ కళాశాలకు డిప్యూటేషన్‌పై పంపించడంతో బీఎడ్ కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్లు ఆశ్రమ పాఠశాలలో వేతనాలు తీసుకుంటున్నారు. బీఎడ్ కళాశాలను ప్రారంభించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రెగ్యూలర్ లెక్చరర్లను నియమించడం లేదు. దశాబ్దాలు దాటిని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రెగ్యూలర్ పోస్టులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేయడం ఫలితంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల చదువులు అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. బీఎడ్ కళాశాలకు రెగ్యూలర్ ప్రిన్సిపాల్ లేకపోగా పీఈటీసీ ప్రిన్సిపాల్ మేస్రం మనోహార్ గత కొన్నేళ్లుగా ఇన్‌చార్జి బాధ్యలు నిర్వహిస్తున్నారు. అదేమాదిరి ఫిలాసఫీ, ఫిజికల్ సైన్స్, తెలుగు, సోషల్ సైకాలజీ, స్కూల్ మేనేజ్‌మెంట్, మ్యాస్, ఇంగ్లీష్ విద్యా దృక్పధాలు, ఫిజికల్ డైరెక్టర్, ఫైన్ ఆర్ట్స్, పర్ఫార్మెన్స్ ఆర్ట్స్, బయోసైన్స్ లాంటివి బోధించడానికి ఆశ్రమ పాఠశాల లకు చెందిన స్కూల్ అసి స్టెంట్లు డిప్యూటేషన్లపై బీఎడ్ కళాశాలలో లెక్చరర్లుగా



సీఎం హామీని సత్వరమే నెరవేర్చాలి

: మేస్రం దుర్గుపటేల్, జిల్లా రాయిసెంటర్ అధ్యక్షుడు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత జనవరి 10న ఆదివాసీ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. బీఎడ్ కళాశాలకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి. అదేవిధంగా డైట్ కళాశాలను లాల్‌టేకిడిలో పునరుద్ధరించాలి.

ఆశ్రమ పాఠశాలల సిబ్బందితో కొనసాగిస్తున్నాం

: మేస్రం మనోహార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, బీఎడ్ కళాశాల, ఉట్నూర్



ఉట్నూర్‌లోని కొమురంభీం ప్రాంగణంలో 2008లో ఏర్పాటు చేసిన బీఎడ్ కళాశాలకు రెగ్యూలర్ సిబ్బంది లేకపోవడంతో ఆశ్రమ పాఠశాలల సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించుకుని ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నాం. ఛాత్రో పాధ్యాయులకు ఉత్తమ శిక్షణతో పాటు నైపుణ్యాలు కల్పిస్తున్నాం.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

● కన్నుల పండువగా సీతారాముల కల్యాణం ● పాల్గొన్న ప్రముఖులు ● జిల్లావ్యాప్తంగా ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



చాందా(టీ)లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆదిలాబాద్ అర్బన్/ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఊరు వాడల ప్రత్యేక పందిళ్లను వేసి హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలో వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాందా(టి) కోదండ రామాలయం, తాటిగూడలోని శ్రీకోదండ రామాలయం, రాంపూర్ రామాలయం, శాంతినగర్, న్యూహౌజింగ్ బోర్డులోని శ్రీరామాంజనేయ ఆలయాలలో సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణాన్ని కమణీయంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్, రాంనగర్‌లోని రామాలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాయల శంకర్ కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జైనథ్, బోరజ్‌లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ భక్తి శ్రద్ధలతో సీతారాముల కల్యాణాన్ని ప్రజలంతా ఘనంగా జరుపుకోవడాన్ని అభినందించారు.

ఉట్నూర్: సమస్త లోక కళ్యాణార్థం ప్రతియేటా జరిగే శ్రీసీతారాముల కల్యాణం వైభవోపేతంగా జరిగింది. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా పాత ఉట్నూర్ ప్రాంతంలో కాకతీయుల ఏలుబడిలో ప్రతాపరుద్రుడి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీసీతారాముల ఆలయం ప్రాంగణంలో వేద పండితుల మంత్ర ఉచ్చరణల మధ్య సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు సంతోష్‌దూబే ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు ఉట్నూర్‌లోని హనుమాన్ మందిరం నుంచి పార్సంది శివకుమార్‌రెడ్డి దంపతులు తలంబ్రాలను శోభాయాత్ర ద్వారా కల్యాణ మండపానికి చేరుకున్నారు. ఈ శోభా యాత్రలో హనుమాన్ దీక్ష భక్తులు వందలాదిగా తరలివచ్చారు. సీతారా ముల కల్యాణం వీక్షించడానికి ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, సీఐ గండికోట మొగిలి, ఎస్సై మనోహార్, తదితరులులు తరలివచ్చారు. అలాగే, ఉట్నూర్ పట్టణంలోని రామ మందిరం ప్రాంగణంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్‌రితేష్, తదితరులు హాజరయ్యారు.

ఇచ్చోడ: శ్రీరామ నవమి వేడుకలు గ్రామగ్రామన ఆదివారం ఘనంగా జరిగాయి. మండలంలోని బాబుల్‌డో, పట్వారీగూడ రామాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అడేగామ(కె), బాబుల్‌డో వద్ద సీతారాముల వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెళ్లి మండపంలో కల్యాణం నిర్వహించారు. ఆ తర్వాత పెద్దఎత్తున్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



బేలలో పూజలందుకుంటున్న సీతారాముల విగ్రహాలు

బోథ్: శ్రీరామనవమిని పురస్కరించమని మండలంలో పలు గ్రామాలలో సీతారామ కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని పొచ్చెర, కౌటా(బి), దన్నూరు, కుచలాపూర్, కనుగుట్ట తదితర గ్రామాలో సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని శబరిమల హనుమాన్ ఆలయాల ముందు వేడుకలను ఘనం గా జరుపుకోవడం జరిగింది. కౌటబి గ్రామంలో జరిగిన వేడుకలలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కాగా, బోథ్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం శ్రీరామనవమి పురస్కరించుకుని పట్టణానికి చెందిన యువకులు శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర ను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రారంభించారు. అలాగే, సీతా సమేత శ్రీరామ చంద్రుని కల్యాణ ఉత్సవ వేడుకల్లో పాల్గొనడం వల్ల నా జీవితం ధన్యమైందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పొచ్చెరా గ్రామంలో సీతారామ కల్యాణ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

జైనథ్: హిందూ ధర్మం, సంప్రదాయాలపై నేడు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం జైనథ్ ఉమ్మడి మండలంలోని బోరజ్, పిప్పర్‌వాడ గ్రామాలలో గల సీతారామ కల్యాణోత్సవానికి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే, శ్రీరామనవమి సందర్భంగా ఉమ్మడి జైనథ్ మండలంలోని బోరజ్ శ్రీరామ ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, ఉమ్మడి జైనథ్ మండలంలోని బోరజ్, సాత్నాల, దీపాయిగూడ, పిప్పర్ వాడ, సాత్నాల, ఆనంద్‌పూర్, తదితర గ్రామాలతో పాటు మండలంలోని బోరజ్ గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జిల్లా సామాజిక కార్యకర్తలు ముడుపు మౌనిష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఉమ్మడి జైనథ్ మండలంలో గల బోరజ్, పిప్పర్‌వాడ రామాలయాల్లో సీతారామ కల్యాణోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లి ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి సతీమణి కంది మౌనారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సోనాల: శ్రీరామనవమి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఊరురా మండపాలు వేసి శ్రీసీతారాముల కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. సోనాల మండల కేంద్రంలోని రామాలయంలో చలువ పందిళ్ల వేసి కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి గజేందర్, అధ్యాపకుల సంఘం కార్యదర్శి బలరాం జాదవ్ హాజరయ్యారు.

తాంసి: సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని రామేశ్వరాలయం, హస్నాపూర్ లోని రామాలయం, బండల నాగపూర్‌లోని రామాలయంలో, కప్పర్లలోని సీతారామలయంలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లోని ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. కళ్యాణం కంటే ముందు మహా యజ్ఞం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సీతారామలకు కళ్యాణం నిర్వహించారు. కప్పర్ల గ్రామంలో నిర్వహించిన కళ్యాణానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కప్పర్ల రామాలయంలో నిర్వహించిన ఆర్కెస్ట్రా పలువురిని ఎంతో ఆకట్టుకుంది. అలాగే, పొన్నారి గ్రామంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రను బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణం అనంతరం ఆయా దేవాలయాల్లో అన్నదానం చేశారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంతో పాటు వడూర్, కుమారి, తేజాపూర్, బుగ్గారం, బుద్దికొండ, కుప్టి, రత్నం, వాంకిడి, కొర్టికల్ తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మావల: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మావల గ్రామంలోని శ్రీకోదండ రామాలయంలో నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా ఉదయం స్వామి వారి పల్లకి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భీంపూర్: మండలంలోని కరంజి, అంతర్గం, అర్లి(టీ) గుట్ట పై ఉన్న కోదండ రామాలయలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నడుమ సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిపారు. మహా అన్నదానం భక్తులు పాల్గొన్నారు. అనంతరం డప్పు వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులను ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో పూజల్లో పాల్గొన్నారు.

బేల: మండలవ్యాప్తంగా ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని డోప్టాల గ్రామంలో శ్రీ రామ కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడకుంటి రాకేష్, గ్రామ పెద్దలు రామెల్లి మోరేశ్వర్, వైద్య కిషన్, రాక్రే అనిల్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

నార్నూర్: శ్రీరామనవమి వేడుకలు నార్నూర్, గాదిగూడ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఊరూరా మండపాలు వేసి శ్రీసీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మహా అన్నదానంతో కార్యక్రమాలు ముగిశాయి. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష భక్తులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ, యువ నాయకులు పాల్గొన్నారు. కాగా, మనిషి జీవితకాలంలో దైవ భక్తి తోనే మనశ్శాంతి ఉంటుందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.గజానంద్ నాయక్ అన్నారు. స్థానిక హనుమాన్ ఆలయంలో భక్తులు శ్రీరామ నవమి పం డుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం పాల్గొని మాట్లాడారు.

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీరామ ఆలయంలో ఆదివారం ఘనంగా సీతారాముల కల్యాణాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, గ్రామస్థులు మాట్లాడుతూ ఏటా సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహిస్తున్నామన్నారు.



శోభాయాత్రలో బందోబస్తును పరిశీలిస్తున్న ఎస్పీ

ఆదిలాబాద్‌లో వైభవంగా శ్రీరామ నవమి శోభాయాత్ర

ఆదిలాబాద్ రూరల్: శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మఠాధిపతి యోగానంద సరస్వతి, తదితరులు శ్రీరాముని విగ్రహం వద్ద పూజలు జరిపిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. ముందుగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కాగా, శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఎస్పీ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దారి పొడవునా యాత్రకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. బందోబస్తు ప్రక్రియను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.



శాంతినగర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామచంద్రారెడ్డి సేవలు మరువలేనివి

● సీఆర్‌ఆర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి దివంగత చిల్కూరి రామచంద్రారెడ్డి సేవలు మరిచి పోలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మాజీ మంత్రి సీఆర్‌ఆర్ జయంతి వేడుకలను పట్టణంలోని శాంతినగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మనువడైన అవ్యక్త్‌తో కేక్ కటింగ్ చేయించారు. అనంతరం సీఆర్‌ఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలకు అందించిన చేయూత ఎప్పటికీ మరిచిపోనిదన్నారు. రిమ్స్ ఆసుపత్రితో పాటు సాగునీటి ప్రాజెక్టులు, నిరుపేదలకు ఇళ్లు లేని వారికి ఇంటి స్థలాలు అందించడం జరిగిందని, ఆయన సేవలు ప్రజల గుండెల్లో ఎప్పటికీ తీపి జ్ఞాపకాలుగా మిగిలి పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబరావ్ పాటిల్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, ఓబీసీ జిల్లా చైర్మన్ అంబకంటి అశోక్‌కుమార్, సేవాదల్ అధ్యక్షుడు మోతిరాం, మాజీ ఎంపీటీసీ సంజయ్‌దుబే, మాజీ ఎంపీటీసీ వసియుద్దిన్, మొహమ్మద్ నాహిద్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, మాజీ మంత్రి చిల్కూరి రామచంద్రారెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్‌రావు పాటిల్, గిమ్మ సంతోష్‌రావు, గుడిపల్లి నగేష్, ఎల్టి భోజారెడ్డి, సుధాకర్‌గౌడ్, ఎంఏ ఖయ్యుం, అశోక్, శ్రీరామ్, ఎల్మ రాంరెడ్డి, ఉమామహేశ్వరి, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

ఉట్నూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఈనెల 14న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని దంతనపల్లిలో ఇంద్రవెల్లి అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి జయంతి పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్షుడు సోంకాంబ్లె మనోహార్, ప్రధాన కార్యదర్శి వాఘమారే కామరాజు, ఉపాధ్యక్షుల శివరాజ్‌పవార్, రాజవర్ధన్ మస్కే, దిలీప్‌మోరే, ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంబ్లె ప్రజ్ఞశీల్, తదితరులు పాల్గొన్నారు.

'బాపు, అంబేద్కర్ బాటలో నడవాలి'

నార్నూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో నడువాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మనకు సమాన హక్కులు అందుతాయని మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్ అన్నారు. ఆదివారం మండలంలోని ఏంపల్లి, బొప్పపూర్ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు దేవ్‌రావ్ లోకండే, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాదవ్ కైలాష్, మైలారం దేవిదాస్, తదితరులున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

బేల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలోని ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ ఆదివారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే పాయల శంకర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ రెడ్డి, మాడవార్ హరీశ్ రెడ్డి, రవి, మహేష్, శ్రీకాంత్, రమేష్, నర్సారెడ్డి పాల్గొన్నారు.



శ్రమదానంతో రోడ్డును బాగు చేసుకుంటున్న గ్రామస్థులు

గోపాల్‌పూర్ వాసుల శ్రమదానం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): రోడ్డు అధ్వానంగా ఉండి రాకపోకలకు వీలు లేకుండా ఉండడంతో మండలంలోని హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. పక్కా రహదారి నిర్మించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్నా ఫలితం లేకపోయింది. దీంతో తొడసం హరిదాస్, మెస్రం ఇంద్రు ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్థులు శ్రమదానం చేసి రహదారిపై ఉన్న గోతులను మట్టితో పూడ్చి చదును చేసుకున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి పక్కా రహదారి నిర్మించాలని కోరారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

బోథ్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ఆదివారం ఎంపీ జి.నగేష్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు కళ్యాణానికి ఆహ్వానించడంతో రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ధర్మ రక్షణకు కృషి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ బలిరాం, కట్ట భూమేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు భక్తుల పాదయాత్ర

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన 21 మంది మాలధారణ భక్తులు ఆదివారం సాయంత్రం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా వెళ్లి హనుమాన్ జయంతి నాటికి కొండగట్టుకు చేరుకోనున్నట్లు తెలిపారు. పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ భక్తులకు కుటుంబ సభ్యులు వారికి వీడ్కోలు పలికారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి'

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యధిక సామాజికవర్గంగా ఉన్న ముదిరాజులు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు ధారవేణి రాము పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం జెండా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. పట్టణంలో సైతం అధిక జనాభా కలిగిన ముదిరాజులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగినన్ని కౌన్సిలర్ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర బీసీ జనాభాలో ప్రథమ స్థానంలో ఉన్న ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇందులో సంఘం ప్రధాన కార్యదర్శి దార్ల రవి, కోశాధికారి బొజ్జ సంతోష్, అఖిల భారత పోలీస్ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు నారాయణ, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష విరమించిన సేవాలాల్ భక్తులు

నార్నూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ దీక్ష తీసుకున్న భక్తులు ఆదివారం శ్రీరామ నవమి రోజున రామరావు మహరాజ్ మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భోగ్ బండర్ అందజేసి దీక్ష విరమించారు. మాజీ సర్పంచ్ బి.గజానంద్ నాయక్, పుష్కర్ జ్ఞానేబా, సురేష్ ఆడె, ఉత్తం రాథోడ్, భారత పవార్, గజానంద్ సెట్, మహేందర్ చవాన్, దిలీప్, కోరెల మహేందర్, తదితరులున్నారు.

ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దినం

● ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వేడుకలు ● పార్టీ జెండాల ఆవిష్కరణ ● పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అని, దేశ అభ్యున్నతే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ నగేష్ అన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించగా.. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలతో హోరెత్తించారు. పార్టీ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఈమేరకు ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు మాట్లాడుతూ... దేశ సమగ్రతకు, అభివృద్ధికి పాటు పడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, నేటి యువతకు బీజేపీ సరైన వేదిక అని తెలిపారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే తమ లక్ష్యమని, అందుకోసం శ్రేణులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఉట్నూర్ పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని వినాయకచౌక్‌లో భరతమాత చిత్రపటానికి పూల మాలలు వేసిన అనంతరం బీజేపీజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ నాయకులు శ్రీరామ్‌నాయక్ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్, మాజీ ఎంపీపీ ఆడేధన్‌లాల్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దావులే బాలాజి, జాదవ్‌సుమన్‌బాయి, బానోత్‌జగన్, చింతల రమణ, తదితరులున్నారు.

బోథ్: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ మండల కన్వీనర్ బి. రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో మండల ప్రధాన కార్యదర్శి ఎల్ తుకారం, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శుభ సూర్య, నాయకులు జి. వెంకటేష్ బారే భోజన్న, తుల దత్తాత్రేయ, మండల నాయకులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండలంలోని గ్రామ గ్రామన బూత్‌ల వారీగా పార్టీ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో బీజేపీ నాయకులు జెండా ఎగురవేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ పాలనను చూసి అన్ని పార్టీలో వణుకు పుడుతుందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం మండల నాయకులతో కలిసి ఆదివారం పార్టీ కార్యాలయ ఆవరణలో జెండాను ఆవిష్కరించారు.

సిరికొండ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని సోంపెల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అలాగే, జైనథ్, తలమడుగు మండలాల్లోనూ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.



ఉట్నూర్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తున్న బీజేపీ నాయకులు



బోథ్‌లో బీజేపీ జెండాను ఎగురవేస్తున్న పార్టీ మండల కన్వీనర్

రాజ్యాంగ పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత : డీసీసీబీ చైర్మన్

తలమడుగు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ రెడ్డి బోజా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్మడం గ్రామం నుంచి సుంకిడి వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు .రాహుల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఉండం గ్రామం నుంచి సుంకిడి వరకు నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, మాజీ జడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, బాబన్న, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు చెన్నల సాయికిరణ్, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వెంకన్న యాదవ్, కమలాకర్, రమేష్ రెడ్డి, రఘు, గంగారం, గణేష్, లోక ప్రవీణ్‌రెడ్డి, నడిపెన్న, సల్ల దేవన్న, బాబు ఖాన్, మహాజన్ గంగారం, ప్రతాప్, పోతయ్య, బాబన్న, రామ్ చందర్ దేశ్ముక్, పోశెట్టి, నారాయణ, రాకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశయం ఘనం.. ఆచరణలో శూన్యం!

(5వ పేజీ తరువాయి...)

బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా వేతనాలు మాత్రం ఆశ్రమ పాఠశాల నుంచి పొందుతున్నారు.

భవనాలు ఉన్నా.. సౌకర్యాలు సున్నా..

ఉట్నూర్ మండలకేంద్రంలోని కొమురం ప్రాంగణంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఈడీ కళాశాలకు రూ.3.50 కోట్ల వ్యయంతో భవనం నిర్మించిన అధికారులు.. సౌకర్యాలు కల్పించడంలో నిమ్మకుండి పోయారు. అందమైన భవనం తరగతి గదులు ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పటికీ రెగ్యూలర్ సిబ్బందిని నియమించక పోవడంతో ఛాత్రోపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. మహిళా ఉపాధ్యాయుల కోసం బీఎడ్ కళాశాల ఆవరణలో కోట్లాది రూపాయలు వెచ్చించి వసతిగృహం భవనం కూడా నిర్మించారు. ఈ హాస్టల్‌కు వార్డెన్ నియమించాలని ఛాత్రోపాధ్యాయులు కోరుతున్నారు. చాత్రోపాధ్యాయులే ప్రతీరోజు భవనం పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడంతో పాటు వారికి కావాల్సిన ఆహారం కూడా వారే వండుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా వసతిగృహం నిర్మించిన అధికారులు రెగ్యూలర్ పారిశుధ్య సిబ్బందితో పాటు ఒక రెగ్యూలర్ వాళ్లను నియమిస్తే బాగుండదని ఛాత్రోపాధ్యాయులు కోరుతున్నారు.

నేషనల్ కౌన్సిల్ నిబంధనలు గాలికి..

ఎన్‌సీటీఈ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్) నిబంధనలను అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే కళాశాల మూతపడే రోజులు కూడా ఉంటాయని పరిశీలకులు అంటున్నారు. ప్రతియేటా ఉట్నూర్ బీఎడ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న గిరిజన నిరుద్యోగులకు బీఎడ్ చదువుకునే అవకాశం. ప్రతియేటా వంద మంది ఛాత్రోపాధ్యాయులు ప్రవేశాలు పొందుతున్నారు. ఫిజికల్ సైన్సులో 10, మ్యాథ్స్ 25, బయోసైన్స్‌లో 20, సోషల్‌లో 35, ఇంగ్లీష్‌లో 10 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఏజెన్సీలోని పేద విద్యార్థులకు ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లి ఉన్నత విద్యను చదువుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు బీఎడ్ కళాశాలకు కావాల్సిన రెగ్యూలర్ పోస్టులను మంజూరు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

మూతబడ్డ డైట్ కళాశాల

గిరిజన సమస్యలపై అధ్యయనం చేయడానికి వచ్చిన లండన్‌కు చెందిన మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ జైనూర్ మండలంలోని మర్లవాయిలో 1953లో గిరిజనులకు విద్య ముఖ్యమని భావించి ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వాలు ఏర్పాటు అయ్యాక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు 1985లో ఉట్నూర్‌లో డైట్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఐదేళ్ల తర్వాత 1990లో లాల్‌టేకిడి డైట్ కళాశాలకు నూతన భవన నిర్మించి అప్పటి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శమంతకమణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంతో మంది గిరిజన నిరుద్యోగులు డైట్ కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. ఎంతోమంది గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ శిక్షణ కల్పిస్తున్న ఈ కేంద్రాన్ని 2005లో జిల్లా అధికారులు ఎలాంటి కారణాలు లేకుండానే మూసివేయడంతో కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం శిథిలదశకు చేరుకుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివాసీ గిరిజనులకు హామీ ఇచ్చిన విధంగా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌లు స్పందించి బీఎడ్ కళాశాలకు రెగ్యూలర్ ఉద్యోగులను నియమించి, డైట్ కళాశాల సైతం పునరుద్ధరణ చేసేలా కృషి చేయాలని ఉమ్మడి జిల్లాలోని గిరిజనులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

సోనాల, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో పొలంలోని ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన ఘటన మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం.. గుబ్రాలతండా గ్రామానికి చెందిన రాజాసింగ్ అనే రైతు ఘన్‌పూర్‌లోని ఆయన వ్యవసాయ భూమిలో అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని నీటి మోటార్లు, ఇతర వ్యవసాయ పరికరాలు మంటలలో కాలిపోయి బూడిదయ్యాయి. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని స్థానికులు కోరారు.



భైంసా శోభాయాత్రలో పాల్గొన్న హిందూవాహిని శ్రేణులు

మార్మోగిన జైశ్రీరాం

● జిల్లావ్యాప్తంగా శ్రీరాముడు, వీరహనుమాన్ విగ్రహాల శోభాయాత్ర ● భైంసాలో హిందూవాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
● మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు ● పాల్గొన్న ఎంపీ నగేష్,ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్

భైంసా, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): భైంసాలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణ పరిధిలో హిందూవాహిని శ్రేణులు శ్రీరాముని విగ్రహంతోపాటు ఛత్రపతి శివాజీ మహారాజ్, వీరంజనేయుని విగ్రహాలకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక గోశాల నుంచి ప్రారంభమైన శోభయాత్ర పురాణాబజార్, బ్రహ్మణ్‌గల్లి, భట్టిగల్లి, గణేష్ నగర్, పద్మావతి నగర్ కాలనీల మీదుగా ప్రధాన రోడ్డు మార్గంలో శివారు ప్రాంతంలోని రామ్‌లీల మైదానం వరకు కొనసాగింది. ఉదయం వేళలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గెడం నగేష్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్, ఎస్పీ డా.జానకీ షర్మిల, అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, హిందూ ఉత్సవసమితి అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్, శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు డా.ముత్యం రెడ్డి, ఆర్ఎస్ఎస్ సంఘచాలక్‌సాధుల కృష్ణదాస్‌లు పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. భవనాలపైనుంచి శ్రీరాముని విగ్రహానికి పూలు చల్లారు. శోభాయాత్రలో హిందూవాహిని, ఆర్ఎస్ఎస్, విశ్వహిందుపరిషత్, భజరంగ్‌దళ్, గోరక్ష దళ్, బీజేపీ శ్రేణులతో పాటు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

● భారీ పోలీసు బందోబస్తు

శోభాయాత్రకు పోలీసుశాఖ భారీ బందోబస్తు చర్యలను చేపట్టింది. ఎస్పీ డా.జానకీ షర్మిల, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్‌ల ఆధ్వర్యంలో టౌన్ సీఐ గోపినాథ్ ప్రణాళికబద్ధమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణాన్ని నాలుగుజోన్లుగా విభజించి భద్రతచర్యలను చేపట్టారు.

దిలావర్‌పూర్: మండలకేంద్రంలోని శ్రీరామస్వామి ఆలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణ మధ్య సీతారాముల కల్యాణం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సతీమణి ఏలేటి కవితారెడ్డి, కూతురు సన్నిత రెడ్డి, అల్లుడు రోహన్ రెడ్డిలు వచ్చి పూజలుచేశారు. వీరికి సీత,రామ,లక్ష్మణ చిత్రపటాలను బహూకరించి చామన్‌పెల్లి ఆలయ, గ్రామ కమిటీ ఘనంగా సన్మానించింది.

సారంగాపూర్: మండలకేంద్రంతోపాటు స్వర్ణ, జామ్ గ్రామాల్లోగల శ్రీరామ ఆలయాల్లో ఆదివారం ఘనంగా శ్రీరామ నవమి వేడుకలను గ్రామాల అభివృద్ధి కమిటీ హిందూ వాహిని అంజన్న స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. జామ్‌లో గల రామమందిరంలో కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్రను నిర్వహించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

దస్తురాబాద్: సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రేవోజీపేట్‌లోని శ్రీరామ ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని బ్రహ్మపురి రథాలగుడి, శాంతినగర్‌లో గల శ్రీరాముడి ఆలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి, కళ్యాణ మహోత్సవం తిలకించారు. కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలోని గీతా మందిరం, రేవోజీపేట్‌లోని రామాలయం, దేవునిగూడెం, పెర్కపల్లె, మున్యాల్, భూత్కూర్ గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌లో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని రామమందిరంలో వేద పండితులు అభిషేకం, అలంకరణతో పాటు కళ్యాణ మహోత్సవం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ, హిందూ వాహిని, గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో శ్రీరాముడి ప్రతిమతో శోభాయాత్ర చేపట్టారు. ఈ శోభాయాత్రలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేష్‌బాబు పాల్గొన్నారు. సీఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే ఆష్టలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి నేతృత్వంలో వేద పండితులు ఘనంగా నిర్వహించారు.

నిర్మల్‌రూరల్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల రామాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి కళ్యాణం జరిపించినట్లు వేద పండితులు వంశీకృష్ణ శర్మ, గౌరవశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ పాండే, జొన్నల మహేష్, ఒడ్నం వేణుగోపాల్, సాయన్న, జొన్నల మనోహర్, భక్తులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని కామోల్, ఎగ్గాం గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సారెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని పార్డి(బి), మాలేగాం, సోనారి, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానవీధుల గుండా ఉత్సవమూర్తులతో శోభాయాత్ర నిర్వహించి శివసాయి ఆలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సప్ప, ప్రతాప్‌సింగ్, నాయకులు ఎన్నిల అనీల్, యేషాల దత్తాత్రి, వివేక్, నాగేందర్, పుప్పాల లింగం, అభిషేక్, గ్రామస్తులు, తదితరులున్నారు.

సోన్: శ్రీరాముడు ఆదర్శవంతమైన పరిపాలన సాగించాడని, యువత ఆయన ఆదర్శాలకు అనుగుణంగా జీవనం సాగించాలని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి. శోభారాణి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం సోన్ మండలం సాకెర గ్రామ శివారులోని శ్రీ సత్యనారాయణ గురూజీ ఆశ్రమంలోని శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా శోభారాణి సత్యనారాయణ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించి అక్షింతలు వేసి పురోహితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. వీరితో పాటు గురుస్వామి చిన్నయ్య, ఆశ్రమ సభ్యులు సుదర్శన్, భీమ్‌రావు, ఆశ్రమ సభ్యులు నవీన్, పోశెట్టి, నరేష్, గంగాధర్, కాంతారావు పాల్గొన్నారు.

కుంటాల: కుంటాలతోపాటు లింబా (బీ), కల్లూరు సాయిబాబా ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అభిషేకం, అర్చన, సీతారాముల కళ్యాణంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య నిర్వహించారు. అంతేగాకుండా సాయంత్రం పూట శ్రీరాముని చిత్రపటానికి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో యువకులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు.

తానూర్ : మండల కేంద్రం తానూర్‌తో మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తానూర్‌లో హిందుసంఘాల ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహంతో ప్రధాన వీధుల గుండా రాముని శోభాయాత్ర నిర్వహించారు.

రామరాజ్య స్థాపనకు కృషిచేద్దాం

● బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



ప్రసంగిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): దేశంలోనూ, రాష్ట్రంలోనూ రామరాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరం కలిసి కృషిచేద్దామని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం నిర్మల్ జిల్లాకేంద్రంలో హిందూవాహిని, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీరామ వీరహనుమాన్ శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకోట ఆలయంలో స్వామి వివేకానంద, భరతమాతకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఏలేటి మాట్లాడుతూ ఆక్రమణదారుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా దేశం ఇంకా రామరాజ్య స్థాపన కాలేదన్నారు. రామరాజ్య స్థాపన కోసం ఎదురుచూస్తున్న సమయంలో దేశ ప్రధానిగా నరేంద్రమోదీ రావడం హిందూ బంధువులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేవం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలోనే ఐదో శక్తిగా ఎదుగుతో ందన్నారు. శోభాయాత్ర దేవర కోట నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఉత్సాహంగా హిందూ బంధువులు పాల్గొన్నారు. ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేందర్ రెడ్డి, హిందూ వాహిని పాత్ర సంఘటన మంత్రి యాదిరెడ్డి, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు, జాదవ్ విఠల్, హిందూ సంఘాల ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంకల్ప్ సొసైటీ మజ్జిగ పంపిణీ

వీర హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఆదివారం సంకల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు మూడారపు కాశీ, ప్రధాన కార్యదర్శి కుంట సాయి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

సహాయ్ సొసైటీ మజ్జిగ పంపిణీ

సహాయ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వీర హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఆదివారం ప్రజలకు మజ్జిగ, నీళ్ల బాటిళ్లు పంపిణీ చేశారు.

సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

నిర్మల్‌అర్బన్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీసాయి దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక చింతకుంట వాడ ప్రధాన కూడలిలో ఈ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శ్రీసాయి దీక్ష సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి లక్కడి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం



కుభీర్ లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



దిలావర్‌పూర్‌లో సీతారాముల కల్యాణం చేస్తున్న దృశ్యం



బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది


ముథోల్ శోభాయాత్రలో పాల్గొన్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్


భైంసాలో శ్రీరాముని విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాటిల్,ఎస్పీ డా. జానకీ షర్మిల


ఉట్నూర్‌లో సీతారాముల విగ్రహాలను దర్శించి చేసుకున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్


బోరజ్‌లో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్


ఆదిలాబాద్‌లో నిర్వహించిన శోభాయాత్రలో శ్రీరాముని ప్రతిమకు పూజలు నిర్వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ

వైభవంగా రాములోరి కల్యాణం

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఆదివారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని వేద పండితుల మంత్రోశ్చరణలతో సీతారాముల కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కల్యాణ తంతును నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

● (ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)


నిర్మల్‌లో పాల్గొన్న ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీలు


శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు


ఉట్నూర్‌లో సీతారాముల విగ్రహాలకు దండలు వేస్తున్న ఏఎస్పీ కాజల్ సింగ్


శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఏలేటి


శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి శోభాయాత్ర

బక్కచిక్కిపోతున్న మూగజీవాలు

భైంసా, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండే ఎండలతో పశుజాతి పడరాని పాట్లు పడుతోంది. ప్రధానంగా ఆహారం, నీటి సమస్యలతో మూగజీవాలు అల్లాడిపోతున్నాయి. పశుగ్రాసం కొరత అన్ని ప్రాంతాల్లోనూ కొట్టొచ్చి నట్లుగా కనిపిస్తోంది. దీంతో పశువులకు సరైన రీతిలో ఆహారం దొరక్క బక్కచిక్కి పోతున్నాయి. ఇక దాహార్తి తీర్చుకోలేక అవి పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. రైతులు తమ తమ పశువులకు ఆహారంగా గ్రాసం తెచ్చిపెట్టేందుకుగాను పాట్లు పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి తెచ్చి పెట్టాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రెండు సీజన్లలోనూ సరైన రీతిలో పంటలు పండక, పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించక ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతాంగానికి గ్రాసం కొనుగోలు చేసి పశువులకు ఆహారంగా పెట్టడం మోయలేని భారంగా పరిణమిస్తోంది. ఈ విపత్కర పరిస్థితిలో గ్రాసం కొరత ఏర్పడి మూగ జీవాలు బక్కచిక్కి పోతూ అల్లాడి పోతున్నాయి.


గ్రాసం కోసం వెంపర్లాడుతున్న పశువులు


ఆహారం కొరతతో బక్కచిక్కిన మూగజీవి

కళావిహీనంగా మారిన పొచ్చెర జలపాతం

బోథ్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోచ్చెర జలపాతం నీరు లేక కళా విహీనంగా మారింది. నాలుగు నెలల క్రితం ఉరకలు వేస్తూ జాలు వారిన జలపాతం ప్రస్తుతం పెద్ద వాగు ఇంకిపోవడంతో వెలవెలబోతుంది.


నీరు లేక కళావిహీనంగా మారిన పొచ్చెర జలపాతం

నీటి కోసం మహిళల పాట్లు

● గ్రామాల్లో దాహం కేకలు ● నీటి ఎద్దడికి నిలువెత్తు సాక్ష్యాలు


నీటి కోసం ప్రమాదకరంగా బావిపై నిల్చుని నీటిని తోడుతున్న మహిళలు




మండుటెండలో బావి వద్ద నుంచి బోస్రా గ్రామానికి బిందెలతో నీటిని మోసుకుంటున్న మహిళలు

ఇచ్చోడ, బజార్‌హత్నూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): చుక్క నీరు దొరక్క పల్లెవాసులు అల్లాడుతున్నారు. బిందెడు నీటి కోసం మహిళలు ఎన్నో పాట్లు పడాల్సి వస్తోంది. వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ అధికమవుతుండగా.. దాహం కేకల అదే రీతిలో వినిపిస్తున్నాయి. భూగర్భజలం అడుగంటడంతో మండలంలోని బోస్రా గ్రామంలో మండుటెండలో బావి వద్ద బిందెలు, బకెట్లతో నీటికోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గుక్కెడు నీటికోసం గ్రామ శివారులో ఉన్న బావి నుంచి కాలినడకన తరలివెళ్తున్నారు. బజార్ హత్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో నీటి కష్టాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడికి ఈ చిత్రాలే నిదర్శనం. తాగునీటి కోసం తాము పడుతున్న ఈ కష్టాలను చూసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నాయకులు మారుమూల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

తాంసి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పొన్నారి గ్రామంలో హైమాసులైట్లను ప్రారంభించారు. ఆలయ సమీపంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. హనుమంతుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా తన నిధుల నుంచి బోథ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు రాజకీయాలకతీతంగా అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా తనవంతు సహకారం అందించాలని అప్పుడే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతీ గ్రామంలో కూడా హైమా స్లైట్లను ఏర్పాటు చేస్తున్నామని, దీనికోసం ప్రతీఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమణ, రేఖ రఘు, అరుణ్, మాజీ సర్పంచ్ అశోక్, మల్లయ్య పాల్గొన్నారు.


తలంబ్రాల వేడుక

కల్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీ నటి కొణిదెల నిహారిక


ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు


కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు


రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.8, కనిష్ఠం 24.5
నిర్మల్ జిల్లా వార్తలు
8
సోమవారం 7 ఏప్రిల్ 2025





• గోదావరి నదిలో కొనసాగుతున్న వంతెన పునాది పనులు

• గోదావరి వద్ద రెండో ట్రాక్ పనులు

• బాసర రైల్వే స్టేషన్‌లో అదనపు ప్లాట్‌ఫామ్ నిర్మాణ పనులు

డబ్లింగ్ పనులు చకచకా..!

- బాసర మీదుగా రెండు లైన్‌లుగా మారనున్న రైల్వే ట్రాక్
- పెరగనున్న రైళ్ల రాకపోకలు
- జిల్లా వాసులకు మెరుగుపడనున్న రైలు సౌకర్యం

బాసర, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న ఏకైక రైల్వేస్టేషన్ బాసర మీదుగా రైలు సౌకర్యం మెరుగపడనుంది. ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్‌కు అదనంగా మరో ట్రాక్ ఏర్పాటు పనులు చకచకా సాగుతున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో పనులు ప్రారంభం కాగా, ప్రస్తుతం సగం వరకు పూర్తయ్యాయి. పనుల్లో ప్రధానమైన గోదావరి నదిపై వంతెన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మహారాష్ట్ర ముత్కేఢ్- సికింద్రాబాద్ వైపు మేడ్చల్ మధ్య దాదాపు 200 కిలోమీటర్లు సింగిల్ లైన్ డబ్లింగ్‌గా మార్చేందుకు పనులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తయితే ఇటు నిజామాబాద్, సికింద్రాబాద్, మహారాష్ట్ర మన్మడ్, ముంబాయి వరకు రైళ్ల సంఖ్య పెరగనుంది. నవీపేట నుంచి బాసర వరకు 14కిలోమీటర్ల పనులను రూ.170 కోట్లతో చేపడుతున్నారు. పనులను 30 నుంచి 40 కిలోమీటర్లు విభజించి ట్రాక్ నిర్మాణ బాధ్యతలను కంపెనీలకు, కాంట్రాక్టర్‌లకు రైల్వేశాఖ అప్పగిస్తోంది. నవీపేట్ నుంచి ఇందల్‌వాయి వరకు, బాసర నుంచి ముత్కేడ్ వరకు మరోసంస్థ చేపట్టనుంది. మొత్తానికి ఈ పనులన్నీ రెండేళ్లలో పూర్తయ్యే అవకాశం కనిపిస్తుంది.

ముమ్మరంగా పనులు

బాసర వద్ద ప్రస్తుతం సింగిల్ ట్రాక్ కోసం మాత్రమే వంతెన ఉంది. డబుల్ ట్రాక్ కోసం మరో వంతెన నిర్మించాలి. ప్రస్తుతం రెండో వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయి నదిలో పిల్లర్ల పనులు కొనసాగుతున్నాయి. ఈ వేసవి నీళ్లు తక్కువగా ఉన్న సమయంలో వంతెన స్తంభాల పనులు జూన్ కల్లా పూర్తిచేసేలా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వర్షాకాలంలో నదిలో నీరున్నప్పటికీ వంతెన పైభాగం పనులు చేసేందుకు ఎలాంటి ఆటంకమూ ఉండదు. వచ్చే డిసెంబరుకల్లా కొత్త వంతెన పూర్తికానుంది. కీలకమైన వంతెన పనులు పూర్తయితే ట్రాక్ పనులు ఇక సులభమే ఇప్పటికే నవీపేట్, బాసర మధ్య కొత్త ట్రాక్ పనులు చివరి దశకు వచ్చాయి. చిన్న చిన్న కాలువ వంతెనలు అండర్‌పాస్ పనులు ఎక్కడికక్కడ కొనసాగుతున్నాయి. బాసర రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మూడు ట్రాక్‌లు, రెండు ప్లాట్‌ఫాంలు ఉంటే అది ఐదు ట్రాక్‌లు, మూడు ప్లాట్‌ఫాంలకు పెరగనుంది.

2027 గోదావరి పుష్కరాలకు సిద్ధమయ్యేనా..

2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అంటే దాదాపు రెండేళ్ల సమయం ఉంది. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ 12 రోజుల వేడుకలకు గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించేందుకు ప్రతీరోజు వేలాది మంది బాసరకు వస్తారు. ప్రతీసారి పుష్కరాలకు బాసరకు సింగిల్ ట్రాక్ కారణంగా రైళ్లు తక్కువగా ఉండేవి. రోడ్డు మార్గాన వాహనాల రద్దీ పెరగడంతో రాకపోకలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈసారి గోదావరి పుష్కరాలకు మాత్రం డబ్లింగ్ లైన్ పూర్తయితే రైళ్ల సంఖ్య పెరగడంతో పాటు గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక రైల్ సౌకర్యం భక్తులకు ఏర్పడనుంది. ఇప్పటికే రైల్వే శాఖ అధికారులకు స్థానికులు ఈ విషయమై విన్నవించారు. గోదావరి పుష్కరాలకల్లా డబ్లింగ్ పూర్తి చేయాలని స్థానికులు రైల్వే అధికారులకు ఇప్పటికే విజ్ఞప్తి చేశారు.

జిల్లా వాసులకు మెరుగుపడనున్న రైలు సౌకర్యం

బాసర మీదుగా రెండో రైల్వే ట్రాక్ పనులు పూర్తయితే రైళ్ల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం 40 వరకు రైళ్లు బాసర మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నాయి. దీని అదనంగా 15 వరకు గూడ్స్ రైళ్లు వెళుతున్నాయి. సింగిల్ ట్రాక్ కారణంగా క్రాసింగ్ సమస్య తలెత్తుతుంది. ఈ సింగిల్ లైన్‌పై రైళ్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు. రెండవ లైన్ ఏర్పడితే ఇటు సికింద్రాబాద్, కరీంనగర్ వైపు అటు మహారాష్ట్ర వైపు వెళ్లే జిల్లా వాసులకు రైల్ సౌకర్యం మెరుగపడనుంది. అదేవిధంగా బాసరకు యాత్రికుల తాకిడి పెరగనుంది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఏపీ నుంచి వచ్చే యాత్రికులకు రైలు సౌకర్యం మెరుగుపడనుంది.

డిసెంబరు నాటికి గోదావరి వంతెన పూర్తి

నవీపేట్, బాసర మధ్యన రెండో ట్రాక్ పనులు 2025 డిసెంబరు కల్లా పనులు పూర్తవుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. గోదావరిపై నిర్మించే వంతెన కూడా సిద్ధమవుతుందని పేర్కొన్నారు. మరో రెండేళ్లలో రెండో ట్రాక్ పనులు పూర్తయి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.



• గోదావరి వద్ద పునాది తవ్వకాల పనులు





ఆలయ ప్రాంగణంలో గుప్తా మహరాజ్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామరావు పటేల్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కుంటాల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. ఆదివారం కల్లూరు సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గుప్తా మహరాజ్ ఆలయ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు, యువతభక్తి మార్గంవైపు మొగ్గు చూపాలని, భగవంతుడిని పూజిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుప్తా మహరాజ్ ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు సాయిబాబా ఆలయ ప్రహరీ, ముఖద్వారం నిర్మాణానికి రూ. 48లక్షలు, ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా రూ.15లక్షలు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్‌కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వేద పండితులు బబ్రు మహారాజ్, స్థానిక నాయకులు జీవీ రమణ రావు, వెంగల్‌రావు, నవీన్, భూమారెడ్డి, నరహరి పటేల్, దిగంబర్ పటేల్, గంగాధర్, చిన్నారెడ్డి, సుదర్శన్‌గౌడ్, గంగయ్య, పలువురు ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి'

ఖానాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, ఫాసిస్టు విధానాలను ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రప్రభుత్వ నిరంకుశత్వ మొండివైఖరికి నిరసనగా ఈనెల 8న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో జిల్లాకేంద్రాల్లో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కమిటీ నాయకులు జక్కుల రాజన్న, కురుమ రాజన్న, అడ్డగట్ల శంకర్, గోనె లచ్చన్న, ఏఐయూకేఎస్ నాయకులు గంపల భీమలింగు, పిట్ల భీమన్న, బరిండ్ల రాజు, ఒలెపు నాగరాజు, ఆత్రం భీమ్ రావు, ఎం. దేవరావు, మాలెపు భాస్కర్, సోనేరావు, తదితరులున్నారు.

శ్రీమార్కండేయ పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక

సోన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడ్తాల్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనెనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా భోగ భూమన్న, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల లింగయ్య, సంయుక్త కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా కస్తూరి రాజు, సభ్యులుగా ఆడెపు ముత్యం, చంద్రశేఖర్, లక్ష్మణ్, గాజుల నారాయణలను ఎన్నుకున్నారు.

న్యూ పోచంపాడ్‌లో మద్యం పట్టివేత

నిర్మల్‌రూరల్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యూపోచంపాడ్‌లో ఆదివారం ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో బెల్ట్‌షాపుపై దాడి నిర్వహించారు. గ్రామంలో సంపంగి శివాయి మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా సుమారు 45.6 లీటర్ల మద్యం, దాని విలువ రూ.25,850 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాల్లో మద్యం విక్రయాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



మహిళకు పర్సును అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

నిర్మల్‌రూరల్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): బస్సులో పర్సు మర్చిపోయిన మహిళలకు ఆదివారం పర్సును అందజేసి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారని డిపో మేనేజర్ పండరి తెలిపారు. ఆదివారం నిర్మల్ నుంచి భైంసా వెళ్తున్న బస్సులో మహిళ రాంపూర్‌వరకు ప్రయాణించి బస్సులోనే పర్సు మర్చిపోయింది. అందులో ఉన్న రూ.10వేలను కండక్టర్ నారాయణ, డ్రైవర్ మధు, ఏఎన్‌రెడ్డి పర్సులో ఉన్న ఫోన్‌నెంబర్ ఆధారంగా పిలిపించి పర్సును మహిళకు అప్పగించినట్లు తెలిపారు. సిబ్బందిని డిపో మేనేజర్ పండరి, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ అభినందించారు.

డోంగుర్‌గాంలో విద్యుత్‌పంపు మోటారు చోరీ

నర్సాపూర్(జి), ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డోంగుర్‌గాం గ్రామంలో సుద్దవాగులో వ్యవసాయ విద్యుత్ వినియోగం కోసం ఏర్పాటు చేసుకున్న సూర్యకాంతరావు అనే రైతుకు చెందిన పంపుమోటార్ గురువారంరాత్రి చోరీకి గురైంది. శుక్రవారం ఉదయం సూర్యకాంతరావు పొలానికి వెళ్లి చూడగా నీరురాకపోవడంతో అనుమానం వచ్చి పంపు వద్ద వెళ్లాడు. అక్కడ మోటార్ కనిపించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులో చోరీ చేశారనే అనుమానంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. చోరీ జరిగిన ప్రదేశాన్ని పోలీసులు పరిశీలించారు. సిద్దేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో ఆటో ట్రాలీ పది గంటల సమయంలో పంటపొలాల వైపు వెళ్లినట్లు రికార్డు అయ్యింది. దీని ఆధారంగా ఎస్సై కిరణ్ సాంకేతికతను ఉపయోగించి నిందితుల కోసం గాలిస్తున్నారు. గతేడాది రూ.20వేలతో ఎస్‌కేటీ కంపెనీ మోటార్‌ను కొనుగోలు చేసినట్లు బాధితుడు తెలిపాడు. గతంలోనూ డోంగుర్‌గాం గ్రామానికి చెందిన రైతులు కామయ్య, గంగాసాగర పంపు సెట్లను ఎత్తుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాడవాడలా మజ్జిగ, ప్రసాదాల పంపిణీ

భైంసా, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆదివారం హిందూవాహిని ఆధ్వర్యంలో భైంసాలో నిర్వహించిన శోభాయాత్రలో వాడవాడలా మజ్జిగ, చల్లటి నీరు, పండ్లు ప్రసాదాల పంపిణీ చేశారు. ప్రతీ వాడలో పలు సంఘాలు, సంస్థలు, ఆయా కాలనీవాసులు కేంద్రాలను ఏర్పాటు చేసి మజ్జిగ,పండ్లు, చల్లనీ నీటితో పాటు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రధాన రోడ్డు మార్గంలోని డా.మహిపాల్ ఆసుపత్రి ఎదురుగా శ్రీ లక్ష్మీ నర్సింహా యోగా గ్రూప్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మహాలక్ష్మీ జ్యువెల్లరీ మార్కెట్, న్యూ మహాలక్ష్మీ జ్యువెల్లరీ మార్కెట్ కమిటీలు వేలాది లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ ఫుట్‌బాల్ క్లబ్ భారీ అన్నప్రసాద వితరణను చేపట్టింది. మార్వాడి ధర్మశాల వద్ద పండ్లు, ప్రసాదాల పంపిణీ చేశారు.



శోభాయాత్రలో పాల్గొన్న వారికి మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

బీజేపీతోనే దేశ అభివృద్ధి

• ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి • జిల్లావ్యాప్తంగా ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్6 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్మల్ జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో ఆవిర్భావ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ హయాంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతోందని అన్నారు. ఎక్కడో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకురావడం మోదీ నాయకత్వం వల్లే సాధ్యమైందన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు బీజేపీ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. పార్టీ పటిష్టతకు భారతమాతకు నిస్వార్థ సేవలు చేసి తమ జీవితాలను త్యాగం చేసిన పార్టీ వ్యవస్థాపక సభ్యులకు, కోట్లాదిమంది నిస్వార్థ కార్యకర్తలను గుర్తుచేసుకొని వారికి నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా అవతరించడం కోసం కృషిచేసిన ప్రతీఒక్కరిని గుర్తుచేసుకోవాలని, వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి మనమంతా సంకల్పాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావులరాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మేడిసెమ్మె రాజు, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయితో పాటు కౌన్సిలర్లు, పట్టణ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

ఖానాపూర్: కోట్లాది మంది కార్యకర్తల కృషితోనే బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన బీజేపీ స్థాపన దివస్ కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గత 30 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులను రితేష్ రాథోడ్ ఘనంగా సన్మానించారు. బీజేపీని మరింత బలోపేతం చేసేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, సీనియర్ నాయకులు పి. అనిల్ రావు, దాదె మల్లయ్య, కోమటిపల్లి రాజేశ్వర్, నల్ల రవీందర్ రెడ్డి, పిట్ట భూమన్న, కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, పడిగెల అశోక్, లక్కవత్తుల రాజేశ్వర్, మేకల నర్సయ్య, తదితరులున్నారు.

ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దిన వేడుకలు

దిలావర్‌పూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు. తమ ఇళ్లపై కూడా బీజేపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు అయిండ్ల నర్సారెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ, అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. స్వార్థం లేని కార్యకర్తలున్న ఏకైక పార్టీ బీజేపీయేనని అదే తమ బలమని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు పీసరి శైలేశ్వర్, నరేష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, డా.రమణ, డా.లక్ష్మణ్, దిలావర్‌పూర్ మాజీ సర్పంచ్ వీరేష్‌కుమార్, ధని నర్సయ్య, మందమల్లేష్, కన్నయ్య, కార్యకర్తలు ఉన్నారు.

నర్సాపూర్(జి)లో..

నర్సాపూర్(జి): బీజేపీ ఆవిర్భావ దినాన్ని ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ జెండాను మాజీ జడ్పీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు అధికారం సాధించి, ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా ఎదిగిందని అలాంటి పార్టీ రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారం సాధించేందుకు మీరందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్, జిల్లాకార్యదర్శి రాజేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, సాయన్న, బూత్ అధ్యక్షుడు రాకేష్, గంగారాం, శంకర్, అశోక్, కార్యకర్తలున్నారు.

సోన్‌లో..

సోన్: మండల కేంద్రంతోపాటు మం డలంలోని న్యూవెల్మల్, సిద్దులకుంట, పాక్‌పట్ల గ్రామాల్లో బీజేపీ పార్టీ జెండాను మండల బీజేపీ నాయకులు ఆవిష్కరించి ఆవి ర్భావదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, మోర్చా జిల్లా అధ్యక్షుడు సాగర్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబ ర్ ముత్యపల్లి నరేష్, అల్లూరి నర్సారెడ్డి, బీజేపీ యూ త్ అధ్యక్షుడు గణేష్, ఓరుగంటి నర్సయ్య, పత్తి రంజి త్, గడ్డం నర్సయ్య, సంతోష్, జక్క రాజేశ్వర్, దాసరి శ్రీనివాస్, అమృత్, అడ్వాల రాజు, అన్వేష్, రాజు, సింగారపు పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా: భైంసాలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దిన వేడుకలను బీజేపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగిన ఆవిర్భావ దిన కార్యక్రమంలో భాగంగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్, పార్టీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ బీజేపీ జెండాను ఎగురవేసారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ హయాంలోనే దేశం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధించిందన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రపంచమే నివ్వెరపోయే ప్రగతిని దేశం సాధించిందని వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ ముథోల్ నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పాటుపడుతున్నానని వివరించారు. నియోజక వర్గ పరిధిలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి, అవసరమైన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విరివిగా నిధులు మంజూరు చేయించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కొరకు గాను పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలని సూచించారు. భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ మాట్లాడుతూ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



దిలావర్‌పూర్‌లో స్వీట్లు పంచుకుంటున్న నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

భైంసారూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాషాయ జెండా ఎగరవేసి సత్తా చాటుదామని బీజేపీ భైంసా మండల అధ్యక్షురాలు సీరం సుష్మరెడ్డి అన్నారు. బీజేపీ పార్టీ ఆవిర్భావ దిన వేడుకలను ఆదివారం మండలంలోని దేగాంగ్రామంలో జరుపుకున్న సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, చంద్రకాంత్ పటేల్, భోజారాం పటేల్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



భైంసాలో పాల్గొన్న ఎమ్మెల్యే రామరావ్ పాటిల్, కార్యకర్తలు



30ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న అశోక్‌ను సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్



జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న నాయకులు